


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఎన్టీఆర్ కృష్ణా
శుక్రవారం 2 జనవరి 2026 పేజీలు 8


# ఆహార భద్రతకు అదనపు భరోసా..



**రేషన్‌కార్డుదారులకు పరిపుష్టి పోషకాల చెక్కి గోధుమపిండి**

**ప్రతినెలా రూ. 20కే కిలో గోధుమ పిండి పంపిణీ**

**లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి**

**రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఎస్.డిల్లీరావు**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం రూ.20కే కిలో చెక్కి గోధుమపిండి అందిస్తోందని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఎస్.డిల్లీరావు తెలిపారు. విజయవాడ అర్బన్ పరిధిలోని పటమట, ఏపీఐఐసీ కాలనీలోని చౌక ధరల దుకాణంలో కార్డుదారులకు గురువారం చెక్కి గోధుమపిండి పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఎస్.డిల్లీరావు.. పౌర సరఫరాల డైరెక్టర్ ఆర్.గోవిందరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ ఉపముఖ్యమంత్రి, గౌరవ మంత్రి ప్రత్యేక సమావేశంలో చేసిన సూచనలు దిశానిర్దేశానికి అనుగుణంగా కొత్త సంవత్సరం ప్రారంభం రోజున సంక్రాంతికి ముందు ఓ మంచి కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. మంచి రాయితీతోనే నాణ్యమైన, పోషకాలతో కూడిన గోధుమ పిండిని అందించడం జరుగు తోందన్నారు. ప్రతినెలా కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన 1,850 మెట్రిక్ టన్నుల గోధుమలను తీసుకొని ప్రస్తుతం గోధుమపిండి సరఫరాకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రోలర్ మిల్లింగ్‌తో పోల్చితే స్టోన్ గ్రైండింగ్ వల్ల ఫైబర్ వంటివి తగ్గిపోకుండా ఉంటాయని.. ఈ నేపథ్యంలో మిగతా 2లో

---

నూతన సాంకేతికతను అలవర్చుకుంటే

## మెరుగైన ఫలితాలు

**మారుతున్న కాలంతోపాటు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి**

**సంచాలకులు సమాచార పౌర సంబంధాల శాఖ కే. ఎస్. విశ్వనాథన్**



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** సమయం ఆదాతోపాటు సులభతరంగా పనిచేయడానికి ఆధునిక సాంకేతికతను ఉద్యోగులు ఉపయోగించుకోవడం వల్ల మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే. ఎస్. విశ్వనాథన్ తెలిపారు. స్థానిక పండిట్ నెహ్రూ బస్టేషన్ ప్రాంగణం ఎన్టీఆర్ పరిపాలనా భవనం రెండో అంతస్థులోని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనరేట్‌లో గురువారం నూతన సంవత్సరం సందర్భంగా మిగతా 2లో...

---



## చదువే ప్రధానం

**క్రమశిక్షణ పట్టుదలతో ఉన్నత శిఖరాలు**

**కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** విద్యార్థులకు చదువే ప్రధానమని, క్రమశిక్షణ పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలనీ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉద్బోధించారు. నూతన ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకుని గురువారం సాయంత్రం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో కృష్ణ సంకల్పం పేరుతో వినూత్నంగా ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు చిన్న సైజు బల్లలు, బాలికలకు సానిటరీ నాప్కిన్ కిట్లు, ముస్తాబు కిట్లు, ఉద్యోగులకు వివిధ రకాల ప్రయోజనాల పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని పంపిణీ చేశారు. అలాగే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 30 లక్షల రూపాయల విలువ చేసే గల్ఫర్ యంత్రాల వాహనాల మంజూరు పత్రాలను ముగ్గురు లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం జనవరి ఒకటో తేదీన పుష్పగుచ్చాలు, మిఠాయిలు, పండ్లు కాకుండా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నోటు పుస్తకాలను జిల్లా అధికారులు తీసుకుని వచ్చి అందజేయడం శుభ పరిణామం అన్నారు. కేవలం పుష్పగుచ్చాలు, మిఠాయిలు వలన పెద్దగా ప్రయోజనం లేదని నలుగురికి సహాయం పడే ఏదైనా మంచి పని • 2లో..

---

## సమిష్టిగా కృషితో..

**పార్టీని మరింత బలోపేతం చేయాలి**

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**



**గన్నవరం, జనవరి 1, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పిలుపునిచ్చారు. గన్నవరం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గురువారం ఉదయం గన్నవరం మండల టీడీపీ ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులతో కలిసి యార్లగడ్డ కేకు కోసి కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే యార్లగడ్డ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంటరీ కమిటీకు గన్నవరం నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం పొందిన ఏడుగురు కమిటీ సభ్యులను యార్లగడ్డ సన్మానించారు. అనంతరం గన్నవరం నియోజకవర్గం నుండి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎంపిక 2

(మొదటిపేజీ తరువాయి)



# చదువే ప్రధానం

## క్రమశిక్షణ పట్టుదలతో ఉన్నత శిఖరాలు



చేయాలని ఉద్దేశంతో జిల్లా యంత్రాంగం “కృష్ణ సంకల్పం“ పేరుతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అదేవిధంగా ఈసారి జనవరి ఒకటో తేదీన ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఉపయోగపడే చిన్న సైజు బల్లలను, బాలికలకు శానిటరీ నాప్కిన్ ఇన్ సినీరేటర్లు, ముస్తాబు కిట్లు అందజేసేందుకు ముందుకు వచ్చిన జిల్లా అధికారులందరినీ అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం నుండి మంచి స్పందన లభించిందని, మొత్తం 42 బాలికల వసతి గృహాలకు ఇన్సినిరేటర్లు అవసరం కాగా 48 వచ్చాయని, 9 10వ తరగతి పిల్లల కోసం 370 చిన్న సైజు బల్లలు అవసరం కాగా 972 వచ్చాయని వాటిని మిగతా తరగతి పిల్లలకు కూడా పంపిణీ చేస్తామన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ పట్టుదల ఉంటే జీవితంలో ఏమైనా సాధించవచ్చున్నారు. ఏ పని చేసిన చిత్తశుద్ధి, ఏకాగ్రత చాలా ముఖ్యమన్నారు.పిల్లలు ఏ పనైనా చేయాలని తలుచుకుని కష్టపడితే ఏ స్థాయికి అయినా చేరుకోగలరన్నారు. అర్థం చేసుకొని చదువుకోవాలని లేకపోతే వ్యర్థమన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తన బ్యాచ్ మేట్ మధ్యప్రదేశ్ లో కలెక్టర్గా పనిచేస్తున్న తమిళనాడుకు చెందిన బాల గురుని, అలాగే ప్రస్తుతం ఐఏఎస్ అధికారిగా రాష్ట్రంలో పనిచేస్తున్న వీర పాండ్యన్ లు ఎన్ని బాధలు ఎదుర్కొని ఉన్నత స్థాయికి చేరుకున్నారో వారి జీవిత గాథలను వివరించి విద్యార్థుల్లో స్ఫూర్తినింపారు.విద్యార్థులు చరవాణికి దూరంగా ఉండాలని,ఒకవేళ వాడాల్సివస్తే పరిమితంగా వాడాలన్నారు. మాదక ద్రవ్యాల జోలికి పోరాదని, కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు భారం కాకుండా వారికి సహాయంగా ఉండాలనీ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, బీసీ సంక్షేమ అధికారి రమేష్, జిల్లా ఉద్యాన అధికారి జే జ్యోతి, డీఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, మార్కెటింగ్ ఎడి నిత్యానందం, మార్క్ఫెడ్ జిల్లా మేనేజరు మురళీ కిషోర్, వయోజన విద్య డిడి బేగ్, పెడన తహసిల్దారు రాజ్యలక్ష్మి కలెక్టరేట్ ఏవో రాధిక, పలువురు వసతి గృహాల సంక్షేమ అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆహార భద్రతకు అదనపు భరోసా..





(మొదటిపేజీ తరువాయి)

మిల్లింగ్ సమయంలో పోషకాలు ఎక్కువగా నష్టపోకుండా ఉండేలా చర్యలు తీసుకొని చిక్కి గోధుమపిండిని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు జిల్లా ప్రధాన కేంద్రాల్లో సరఫరా చేస్తున్నామని.. దశల వారీగా కార్యక్రమాన్ని విస్తృతం చేయనున్నట్లు వెల్లడించారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రేషన్ పంపిణీలో ఏవైనా సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పౌర సరఫరాల డైరెక్టర్ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత చట్టం, 2013 మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారులకు వివిధ సరుకులు పంపిణీ చేస్తున్నామని.. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి ప్రభుత్వం నాణ్యమైన పోషక సహిత గోధుమపిండిని అందించడం జరుగుతోందన్నారు. మిల్లింగ్, ప్యాకింగ్, రవాణా ఇలా ప్రతి దశలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పేదల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా ఎప్పటికప్పుడు ప్రత్యేక కార్యక్రమాలను పట్టాలకెక్కిస్తోందని.. వీటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, ఏఎస్వో శ్రీనివాసులు నాయుడు, జిల్లా డీలర్ల అసోసియేషన్ కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ శివప్రసాద్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సాంకేతికతను అలవర్చుకుంటే మెరుగైన ఫలితాలు



(మొదటిపేజీ తరువాయి)

సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే. ఎస్. విశ్వనాథన్ ఉద్యోగులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంచాలకులు కే. విశ్వనాథన్ ఉద్యోగులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం మాట్లాడుతూ మారుతున్న కాలంతోపాటు ఉద్యోగులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలైన కృత్రిమ మేథ (ఏఐ), చాట్ జీపీటీ, గూగుల్ జెమినీ లాంటి వాటిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. దీనివల్ల సమయం ఆదాతోపాటు పనిని సులభతరంగా చేయొచ్చన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా గా ఈ శాఖలో చేరి స్వల్పకాలమే అయ్యిందని, గతంలో కంటే ఉద్యోగులు తమ పనితీరులో మెరుగైన ఫలితాలు కనపర్చారని కితాబిచ్చారు. ప్రెస్ రిలీజ్ లకే పరిమితం కాకుండా, కొత్త ప్రచార పద్ధతులను అవలంబించాలని, ఇందుకోసం ఒక ప్రత్యేక వెబ్సైట్ను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఉద్యోగి కొత్త విషయాలను నేర్చుకుంటూ ముందుకెళ్లడం వల్ల శాఖ మరింత బలోపేతమై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్య సాధనకు చేరువకాగలమన్నారు. శాఖలో సిబ్బంది కొరత ఉన్నా, కొత్త జిల్లాలు ఏర్పడటంతో పని భారం పెరిగినా అందుబాటులో ఉన్న అధికారులు, సిబ్బందితోనే విజయవంతంగా తమ విధులు నిర్వర్తించడం అభినందనీయమని సంచాలకులు కే. ఎస్. విశ్వనాథన్ తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్లు పి. కిరణ్ కుమార్, ఐ. సూర్యచంద్రరావు, సీఐఈ ఓ. మధుసూధన, ఆర్ఐఈ డాక్టర్. టి. నాగరాజ, డిప్యూటీ డైరెక్టర్లు బి. పూర్ణచంద్రరావు, పి. వెంకట్రాజ్ గౌడ్, డి. రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు పి. రాజశేఖర్, ఏఎస్ వీరభద్రరావు, కే. నారాయణ రెడ్డి, కే. తిరుపాలయ్య, ఎస్వీ మోహన్ రావు, ఏవో పి. సుదర్శనరావు, జేఈవో నాగరాజు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సమిష్టిగా కృషితో పార్టీని మరింత బలోపేతం చేయాలి



(మొదటిపేజీ తరువాయి)

చేసిన 50 మంది ఉత్తమ కార్యకర్తలకు గౌరవ సూచకంగా సర్టిఫికెట్లను అందచేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా కార్యకర్తలు ఎదురొడ్డి నిలిచి తెలుగుదేశం పార్టీని నిలబెట్టారని కొనియాడారు. గత ఎన్నికల్లో వైసీపీ మెజార్టీ వచ్చిన గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే రోజుల్లో టీడీపీ మెజార్టీ సాధించేలా కృషి చేయాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా ముందుకు సాగుతున్నట్లు పునరుద్ఘాటించారు. నియోజవర్గంలో నాలుగు భవనాలు కట్టి పది రోడ్లు వేస్తే అభివృద్ధి అనుకోవటం భావ్యం కాదని చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే నియోజకవర్గం అభివృద్ధి చెందినట్లుగా భావించాల్సి ఉంటుందన్నారు. గన్నవరం నియోజకవర్గంలో అంకితభావంతో పనిచేసిన అన్ని వర్గాల నాయకులకు పార్టీ పదవుల్లో స్థానం కల్పించామని తెలిపారు. నామినేటెడ్ పోస్టుల్లో నియోజకవర్గానికి తీరని అన్యాయం జరిగిందని ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లినట్టు యార్లగడ్డ వివరించారు. బడుగు, బలహీన వర్గాలకు ప్రతినిత్యం కల్పిస్తూ పేదవారిని సైతం మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని ఎమ్మెల్యే వెంకట్రావు పేర్కొన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన బాలయోగిని లోక్ సభ స్పీకర్ గా చేసిన సంగతిని సందర్భంగా గుర్తు చేశారు. బుడమేరు ఆక్రమణలను తొలగించేందుకు నాయకులు, కార్యకర్తలు అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే సూచించారు. గడచిన ఏడాది కాలంలో ఎన్నో ప్రజా సమస్యల పరిష్కరించామని ఇదే స్ఫూర్తితో నూతన సంవత్సరం ప్రజా సమస్యల పరిష్కరిస్తూ ప్రజలకు మరింత చేరువకావాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ ఉద్యోగులు, పోలీస్ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు రూపొందించిన క్యాలెండర్లు, డైరీలను ఎమ్మెల్యే యార్లగడ్డ ఆవిష్కరించారు...



# ఎమ్మెల్యే వసంతకి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అధికారులు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** నూతన ఆంగ్ల ఏడాదిని ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతించారు. తమ అభిమాన నేత మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ని పలకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వివిధ గ్రామాల నుంచి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు స్వగ్రామమైన ఐతవరం గ్రామానికి నాయకులు గురువారం భారీగా తరలివచ్చారు. వివిధ సామాజిక మాధ్యమాల్లో కూడా శుభాకాంక్షలు తెలిపారు. తమ అభిమానాన్ని చాటుకున్నారు. అందరినీ ఘనంగా స్వాగతించి పేరు పేరునా ఆప్యాయంగా పలకరిస్తూ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 ఏడాదిలో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు పాలనలో అందరికీ మంచి జరుగుతుందన్నారు. పేదల సంక్షేమంతో పాటు ఏపీ సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని విజయవాడ రూరల్, ఇబ్రహీంపట్నం, కొండపల్లి మున్సిపాలిటీ, జి.కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం మండలాల నుంచి భారీగా నాయకులు తరలివచ్చారు. ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు శాసనసభ్యులు కృష్ణప్రసాదు ని కలిశారు.

## పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే



**పామర్రు మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని పలువురు లబ్ధిదారులకు పామర్రులోని పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా అందజేశారు. పామర్రు టౌన్ కి చెందిన ఆకుల రాజేశ్వరికి 89,616 రూపాయలు, మండల పరిధిలోని కొమరవోలు గ్రామానికి చెందిన మేడపాటి ప్రసాద్ కు 47,184 రూపాయలు, పమిడిముక్కల మండలం గురజాడ గ్రామానికి చెందిన రాజులపాటి నిఖిల్ కు 18 వేల రూపాయలు, మొవ్వ మండలం నిడుమోలు గ్రామానికి చెందిన కందుకూరి కోటేశ్వరరావుకు 23,400 రూపాయల వంతున మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ జస్టిస్ & హ్యూమన్ రైట్స్‌లో కీలక నియామకాలు





**గన్నవరం, జనవరి 1, మేజర్ న్యూస్ :** నేషనల్ జస్టిస్ & హ్యూమన్ రైట్స్ సంస్థలో ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రెటరీగా కృష్ణా జిల్లా, గన్నవరం గ్రామానికి చెందిన కందగడ్డల నాగ రామును, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా ఇంచార్జిగా కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, గన్నవరం గ్రామానికి చెందిన గుర్రం ప్రసాద్ ను నియమించినట్లు సంస్థ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలిపారు. ఈ సందర్భంగా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ జస్టిస్ & హ్యూమన్ రైట్స్ స్టేట్ సెక్రటరీ వి.వి.వి. సత్య ప్రసాద్ తో పాటు సంస్థకు చెందిన పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు. నియామక పత్రాలు అందుకున్న అనంతరం స్టేట్ జనరల్ సెక్రెటరీ కందగడ్డల నాగరాము, ఆంధ్రప్రదేశ్ స్టేట్ మీడియా ఇంచార్జ్ గుర్రం ప్రసాద్ మాట్లాడుతూ, సంస్థ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, మానవ హక్కులు, సామాజిక న్యాయం పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ బాధ్యతలను తమపై నమ్మకంతో అప్పగించిన సంస్థ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు కార్యకర్తలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా మచిలీపట్నం మండలం కానూరు గ్రామంలో కృష్ణాజిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణకి వారి నివాసం వద్ద నియోజకవర్గ నలుమూలల నుండి వచ్చిన టీడీపీ,నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ సిబ్బంది వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా ఆయన 2026 సంవత్సరం అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని ఆకాంక్షించారు.



## గురుకుల పాఠశాలకు వంటగది సామాగ్రి వితరణ

**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నిమ్మకూరులో గల రెసిడెన్షియల్ పాఠశాల కళాశాలకు వంటగది సామాగ్రిని బహుకరించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిమ్మకూరు శాఖ గురువారం వీటిని బహుకరించారు. సుమారు రూ.61,016ల విలువగల 10 లీటర్ల సామర్థ్యం గల గ్రైండర్, ఒకేసారి 20 దోసలు వేయగల సామర్థ్యం ఉన్న దోస పాన్, ఇతర వంటగది సంబంధిత వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ముంబై కేంద్ర కార్యాలయం డిప్యూటీ జనరల్ మేనేజర్ సంజయ్ సహాయ్, చీఫ్ మేనేజర్ మిత్రజీత్, మచిలీపట్నం ప్రాంతీయ కార్యాలయం ప్రాంతీయ అధికారి కె. వెంకటరావు, డిప్యూటీ ప్రాంతీయ అధికారి హెచ్. పి. దాస్, చీఫ్ మేనేజర్ ప్రహ్లాద్, సుబ్బారావు, నిమ్మకూరు శాఖ మేనేజర్ మానిష్ పవన్ పాల్గొని కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకుమారికి ఈ సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మీకుమారి బ్యాంక్అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## అవనిగడ్డలో పార్టీ కార్యాలయాల వద్ద అభిమానుల సందడి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన అవనిగడ్డలో రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద అభిమానుల అధికారుల సందడి నెలకొంది. ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కార్యాలయం వద్ద వివిధ శాఖలకు చెందిన అధికారులు శుభాకాంక్షలు తెలియజేయటానికి బారులు తీరారు వారితో పాటు నియోజకవర్గంలోని కూటమి నేతలు ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ కు ఆయన తనయుడు వెంకట్రాంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక వైఎస్ఆర్ సీపీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు ఎంపీపీ తుంగల సుమతి దేవి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వైసిపి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి రమేష్ బాబుకు ఆయన తనయుడు వికాస్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రముఖ వ్యాపారవేత్త, విక్కుర్తి వీరరాఘవయ్య ఫౌండేషన్ చైర్మన్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు కార్యాలయం వద్ద పలు పార్టీలకు చెందిన వారు ఆయన అభిమానులు భారీగా తరలివచ్చి శ్రీనివాసరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వైసిపి నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు కార్యాలయం వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పూలదండలు బొకేలతో తరలివచ్చి కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుతున్నారు. జనసేన నాయకుడు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు కార్యాలయం వద్ద జనసైనికులు ఉత్సాహంగా నూతన సంవత్సర సంబరాలను జరుపుకుంటారు. మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో మాదివాడ వెంకటకృష్ణ (క్రిస్టియన్) నివాసం వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు వెంకటకృష్ణ అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన దైవ సృజనుల కార్యక్రమంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



## 21 రోజులు షెల్టర్ ఇచ్చి ఆదుకున్న మహానుభావుడు కృష్ణారావు

### మండలి వెంకటకృష్ణారావుకి నివాళులర్పించిన చింతకోళ్ల గ్రామస్తులు

**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు ప్రధాన సెంటర్లో మండలి వెంకటకృష్ణారావు శతజయంతి వేడుకలను చింతకోళ్ల గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. దేశు ఆదిశేషు, పేరుమళ్ళ వెంకటేశ్వరరావు, గంజాల జల వీరుడు, పేరుమళ్ళ గోవిందు, పేరే వంశీ, పేరుమళ్ళ శీను,. ఈ సందర్భంగా చింతకోళ్ల గ్రామస్తులు మాట్లాడుతూ దివిస్యమ ఉప్పెన సమయంలో మా ఊరి మొత్తం ఉప్పెనలో కొట్టుకుపోయిందని, నేను కూడా కొట్టుకుని పోయి ఒక ఊరి దగ్గర చిక్కుకున్నానని, అలాంటి సమయంలో మానవతా దృక్పథంతో మండల వెంకటకృష్ణా రావు మా ఊరిని అవనిగడ్డ గాంధీ క్షేత్రంనికి తీసుకు వచ్చి 21 రోజులు షెల్టర్ ఇచ్చారని ఈ సందర్భంగా చింతకోళ్ల గ్రామస్తులు గుర్తుచేసుకున్నారు. కృష్ణారావు శతజయంతి వేడుకల్లో ఆయన విగ్రహానికి పూలమాల వేసే అవకాశం మాకు వచ్చినందుకు మాకు చాలా ఆనందంగా ఉందని గ్రామస్తులు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ, కూటమి నాయకులు పాల్గొన్నారు..

## కోడూరు రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు సత్కారం



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు అయ్యప్పస్వామి దేవాలయానికి వెళ్లే రహదారి సరిగ్గా లేదని నిర్మాణం చేయాలని అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ వారు గతంలో ఎమ్మెల్యేని కోరారు బుధవారం అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అయ్యప్పస్వామి దేవాలయనికి బీటీ రోడ్డు నిర్మాణానికి 20 లక్షలు మంజూరు చేసినట్లు ప్రకటించారు గురువారం అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు

## అంబాపురం వైసీపీ అధ్యక్షుడు పుట్టిన రోజు వేడుకలు



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** మండలం అంబాపురం గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లమోతు చంద్రశేఖర్ పుట్టిన రోజు వేడుకలు పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. అంబాపురం ఒకటో వార్డులో పార్టీ కార్యాలయం వద్ద కందగడ్డల సాయి ఆద్వర్యంలో కేకును కట్ చేసి అందరికి పంచిపెట్టారు. పాములు కాలవ సెంటర్‌లో షేక్ హనిఫ్,తోటముల సెంటర్ లో ఆయిలా విజయ, అంబాపురం సెంటర్‌లో కొడాలి భరత్, దొండపాటి షడ్రక్, పచ్చిగళ్ళ కుమార్, కొడాలి ప్రవీణ్, తోడేటి కిరణ్,సొంగ దయాకర్, వారి ఆధ్వర్యంలో అంబాపురం పార్టీ కార్యాలయం, వైయస్సార్ బొమ్మ వద్ద పెద్ద ఎత్తున కేకును కట్ చేసి బాణసంచిలు పేల్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు మహిళలు పార్టీ పెద్దలు పాల్గొన్నారు

## మంత్రి కలక్టర్ చేతుల మీదుగా పిల్లలకు ముస్తాబు కిట్లు పంపిణీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో ఉన్న ప్రీ మెట్రిక్ వసతి గృహములల్లో 1637 మంది విద్యార్థిని, విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. నూతన సంవత్సరము సందర్భంగా సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సొం త నిధులతో 100 ముస్తాబు కిట్లును మంత్రి కొల్లు రవీంద్ర,, కలెక్టర్ డీ కే బాలాజీ, జాయింట్ కలెక్టర్ యం నవీన్,జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ రావు సమక్షంలో 100 మంది పిల్లలకు ముస్తాబు కిట్లును అందచేయడం చేశారు. ముస్తాబు కిట్లులో ఉన్న పరికిరాలు అద్దం,దువ్వెన, సబ్బు, నెయిల్ కట్టర్, పౌడర్, కొబ్బరి నూనె.చిన్నవయస్సు లోనే పరిశుభ్రత,క్రమశిక్షణ, వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, నేర్చుకునే సామర్థ్యాన్ని, విద్యార్థుల్లో పాజిటివ్ ఆటిట్యూడ్ చురుకుదనం పెంపొందిచుకోవటం ముస్తాబు కార్యక్రము ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.

# సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం





### పామర్రు పార్టీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**ఎమ్మెల్యే దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు, కూటమి శ్రేణులు, అధికారులు**

**పామర్రు మేజర్ న్యూస్:** నూతన సంవత్సరంలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తామంతా ముందుకు వెళ్తున్నామని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రులోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గురువారం 2026 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజలు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, అనధికార ప్రముఖులు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మిశ్రమ దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పలువురు పూల మొక్కలు, బొకేలు స్వీట్లు కేకులు అందించి శుభాకాంక్షలు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందన్నారు. సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ఈ కొత్త ఏడాదిలో తామంతా ముందుకు వెళుతున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పామర్రు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి అందరి భాగస్వామ్యంతో కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా కుమార్ రాజా పేర్కొన్నారు. ఎన్నో ఆశలు, ఆనందాలు, సంతోషాలను మోసుకువస్తున్న కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నామన్నారు. నియోజకవర్గ ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరికీ ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, ఆనందాన్ని తీసుకురావాలని కోరుకుంటున్నానన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు, మొవ్వ వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్లు జున్ను శోభన్ బాబు, దోనేపూడి శివరామయ్య, ఆయా పాలకవర్గ సభ్యులు, నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే కుమార్ రాజాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రెవెన్యూ, మండల పరిషత్, విద్యాశాఖ, పోలీస్, ఎక్సైజ్, గృహ నిర్మాణం, పంచాయతీరాజ్,ఆర్ డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ శాఖలు, ఆర్ అండ్ బి, రవాణా శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది కూడా ఎమ్మెల్యేకు పుష్పగుచ్చాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, దేవస్థానాల పాలకమండలి సభ్యులు, పిఏసిఎస్‌ల పాలకమండలి సభ్యులు, నీటి సంఘాల చైర్మన్లు, సభ్యులు కూడా శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

**నోటు పుస్తకాలు, పెన్నులు అందించి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన రమేష్ రెడ్డి**

కాగా మొవ్వ మండలం కాజ గ్రామానికి చెందిన మద్రివాడ రమేష్ రెడ్డి, ఆయన కుమారుడు సీతారామరెడ్డిలు వినూత్నంగా నోట్ పుస్తకాలు, పెన్నులు, తెల్ల కాగితాలను నూతన సంవత్సర సందర్భంగా కుమార్ రాజాకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరిని ఎమ్మెల్యే కుమార్ రాజా ప్రత్యేకంగా అభినందించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో తాతా రాజీవ్ గాంధీ పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధికి టీమ్ ఎన్టీఆర్ పని చేయాలి




**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం ప్రారంభం నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ వారు కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ఎట్ హోమ్ కార్యక్రమంలో సీపీ ఎస్వీ రాజశేఖర బాబు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులు. కార్యక్రమంలో జిలాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సర విజయాలను స్ఫూర్తిగా తీసుకొని 2026లో జిల్లా సమగ్ర అభివృద్ధికి టీమ్ ఎన్టీఆర్ పని చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా గౌరవ ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేసినట్లు సమన్వయంతో పనిచేసి జిల్లాను అన్ని విధాలుగా ముందు నిలిపేలా కృషి చేయాలన్నారు.

### కమిషనర్ వారి కార్యాలయంలో..



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** గురువారం నగర పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నూతన సంవత్సరం 2026 సందర్భంగా న్యూ ఇయర్ వేడుకలను ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ అధికారులు, సి.పి.ఓ.అధికారులు, సిబ్బంది కలిసి నగర పోలీస్ ఎస్.వి.రాజ శేఖర బాబు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పోలీస్ కమీషనర్లు కృష్ణ కాంత్ పటేల్, షిరీన్ బేగం, తిరుమలేశ్వర రెడ్డి, కె.జి.వి.సరిత,కృష్ణ ప్రసన్న, ఏ.డి.సి.పి.లు, ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, సిబ్బంది అందరూ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

### పామర్రు హోసన్నా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో..



**పామర్రు మేజర్ న్యూస్:** పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో హోసన్నా చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన "నూతన సంవత్సర" వేడుకలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, ఆయన సతీమణి వర్ల విశ్రమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ నూతన సంవత్సరములో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. దైవ భక్తి కలిగిన వారు ప్రభువు కృపతో నూతన సంవత్సరంలో మంచి ఆయురారోగ్యాలతో సుఖంగా జీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. శాంతి ప్రేమ తో వ్యవహరించే వారికి ఎల్లప్పుడూ ప్రభువు ఆశీస్సులు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హోసన్నా చర్చి పాస్టర్ దావీదు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేకును కుమార్ రాజా దంపతులు కట్ చేసి ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు దైవ సేవకులు, విశ్వాసులు, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకలలో మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆనందోత్సాహాల నడుమ అనిల్ కుమార్ కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ వేడుకలలో పామర్రు, తోట్లవల్లూరు జడ్పిటిసి సభ్యులు స్వరూపరాణి, జొన్నల రామమోహనరెడ్డి, పామర్రు ఎంపీపీ దాసరి అశోక్ కుమార్, పార్టీ నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, రాజులపాటి రాఘవరావు, యలమంచిలి గణేష్ బాబు, దేవభక్తుని రాము, ఆరుమళ్ళ రమాదేవి, ఆరేపల్లి శ్రీనివాసరావు తదితరులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. అనంతరం అనిల్ కుమార్ మచిలీపట్నం వెళ్లి కృష్ణాజిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య (నాని)ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సంవత్సరం సందర్భంగా చర్చిలకు కేకులు పంపిణీ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** నియోజవర్గంలో జి కొండూరులో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ ఈ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండల కేంద్రములోని సుమారు 24 చర్చిలకు జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పజ్జూరు వెంకటేశ్వరరావు ( బుల్లి) అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ప్రతి ఒక్కరూ సంతోషంతో కొత్త సంవత్సరం జరుపుకోవాలని ఇచ్చిన పిలుపు మేరకు, కొత్త సంవత్సరంలో అందరికి మంచి జరగాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు, మైలవరం నియోజకవర్గం పటాపంచుల నరసింహారావు, మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్, మాజీ సర్పంచ్ చందా నాగయ్య, జి,కొండూరు పి ఎస్ సి ఎస్ అధ్యక్షులు శ్రీనివాసరావు, గ్రామ పార్టీ సెక్రటరీ బడుగు రమేష్, బేతపూడి ఏసు, మహిళా నాయకురాలు నాగారత్నం, బురుసు శివ, కందుల విశ్వ కుమార్, యూనిట్ కో యూనిట్ ఇంచార్జ్ లు బెజవాడ గణపతి రావు పజ్జూరు శ్రీనివాసరావు,దాసరి హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.



### వెలగలేరు గ్రామ టీడీపీ నేతలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**జి.కొండూరు మేజర్ న్యూస్:** మండలం వెలగలేరు గ్రామ తెలుగుదేశం పార్టీ నేతలకు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎమ్మెల్యేని గ్రామ టీడీపీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన చిరుమామిళ్ల రవికుమార్ తో పాటు టీడీపీ నాయకులు, ఉపసర్పంచి కిలారు వెంకటరత్నం, ఏపూరి రవి, జమ్ముల శేషగిరిరావు తదితర నాయకులు ఐతవరంలో ప్రత్యేకంగా కల్సి శుభాకాంక్షలు తెలిపారు. వారికి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.

# 2026లో కృష్ణాజిల్లా మరింత అభివృద్ధి సాధించాలి..







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, 2026లో ఆయన నాయకత్వంలో కృష్ణా జిల్లా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు నగరంలోని జిల్లా కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయానికి విచ్చేసి కలెక్టర్ దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.





ఈ సందర్భంగా అధికారులు, విద్యార్థులకు ఉపయోగపడే చిన్న సైజు బల్లలను పెద్ద మొత్తంలో అందించారు. జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు, కె.ఆర్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ హౌసింగ్ పీడీ పోతురాజు, బందరు, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీఓలు కే స్వాతి, జి బాలసుబ్రమణ్యం, బివిస్ హేలా షారోన్, డిఆర్డీఏ, మెప్మా, ఐసిడిఎస్ పిడిలు హరిహరనాథ్, సాయిబాబు, ఎం. ఎన్ రాణి, కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి కూన రాంజీ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఉష, కలెక్టరేట్ ఏవో రాధిక, డిపిఓ జే అరుణ, ఉద్యాన, మత్స్య, పశుసంవర్ధక శాఖల అధికారులు జె జ్యోతి, నాగరాజా, చిన్న నరసింహులు, సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతులు, వయోవృద్ధులు విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖల అధికారులు షేక్ షాహిద్ బాబు, ఫణి ధూర్జటి, జి రమేష్, కామరాజు, డిఇఓ యు వి సుబ్బారావు, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, డీఎస్ఓ జీ మోహన్ రావు, అగ్నిమాపక శాఖ అధికారి ఏసురత్నం, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, పర్యాటక శాఖ జిల్లా మేనేజర్ రామ్ లక్ష్మణరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వెంకటేశ్వర్ ప్రసాద్, మచిలీపట్నం, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, నజీర్, పలువురు తహసీల్దారులు తదితర అధికారులు జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## కృత్తివెన్ను క్రైస్తవ ప్రార్థన మందిరాలలో...





**కృత్తివెన్ను మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని క్రైస్తవ ప్రార్థన మందిరాలలో ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. కొమ్మళ్ళపూడి ప్యారీస్ సి ఎస్ ఐ చర్చ్ పాస్టర్ రెవరెండ్ ఎం.స్పర్జన్ కుమార్ ఆధ్వర్యంలో సీతనపల్లి, కొమ్మళ్ళపూడి, మునిపెడ, గరిశపూడి, ప్రార్థన మందిరాలలో ప్రత్యేక గీతాలు ఆరాధనలు తోపాటు దైవ సందేశాన్ని అందించారు. సీతనపల్లి సిఎస్ఐ చర్చిలో 30 కేజీల కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కృత్తివెన్ను ఇమ్మానియేల్ చర్చ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో డేనియల్ రాజ్, గుడిదిబ్బ మన్నా చర్చ్ రెవరెండ్ ఎస్ ప్రభు దాస్, దోమనగొంది అభిశక్తుని గాస్పల్ మినిస్ట్రీస్ పాస్టర్ ఆర్ ఇర్మియ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ప్రార్థన మందిరాలలో నూతన సంవత్సర వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చిన్నారుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఆరాధన అనంతరం ప్రేమ విందు నిర్వహించారు ఈ వేడుకలలో సి ఎస్ ఐ కౌన్సిల్ మెంబర్ చింతల డానియల్, అయా సంఘాల సంఘ పెద్దలు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# 2026 ఏడాదిలో అందరూ సంతోషంగా ఉండాలి

### మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

మైలవరం, మేజర్ న్యూస్: నూతన ఆంగ్ల ఏడాదిని ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతించారు. తమ అభిమాన నేత మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ని పలకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వివిధ గ్రామాల నుంచి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు స్వగ్రామమైన ఐతవరం గ్రామానికి నాయకులు గురువారం భారీగా తరలివచ్చారు. వివిధ సామాజిక మాధ్యమాల్లో కూడా శుభాకాంక్షలు తెలిపారు. తమ అభిమానాన్ని చాటుకున్నారు. అందరినీ ఘనంగా స్వాగతించి పేరు పేరునా ఆప్యాయంగా పలకరిస్తూ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే




మాట్లాడుతూ 2026 ఏడాదిలో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు పాలనలో అందరికీ మంచి జరుగుతుందన్నారు. పేదల సంక్షేమంతో పాటు ఏపీ సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని విజయవాడ రూరల్, ఇబ్రహీంపట్నం, కొండపల్లి మున్సిపాలిటీ, జి.కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం మండలాల నుంచి భారీగా నాయకులు తరలివచ్చారు. ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు శాసనసభ్యులు కృష్ణప్రసాదు కు శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గురువారం జడ్జి బంగ్లాలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.గోపిని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సంవత్సరం సందర్భంగా వస్త్రాల పంపిణీ

**ఈమని మురళీకృష్ణ ఆధ్వర్యంలో అందజేత**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, చెవుటూరు సొసైటీలో అధ్యక్షులు ఈమని మురళీకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం చీరలను పంపిణీ చేశారు. 250 మందికి రూ.60వేల వ్యయంతో పలు ప్రార్ధనా మందిరాల్లో వీటిని అందజేసినట్లు ఆయన తెలిపారు. ముందుగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఏడాది ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయటం మనసుకు ఎంతో సంతృప్తినిస్తుందని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈమని మురళీకృష్ణ ఈమని శ్రీనివాసరావు మెండెం వెంకట్రావు మంద జార్జ్ ఇస్రాయేలు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఇంచార్జ్ నరేష్‌కు పలువురి శుభాకాంక్షలు



**పామర్రు మేజర్ న్యూస్:** పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్ ను ఆ పార్టీ నాయకులు పలువురు పామర్రులోని పార్టీ కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ యర్రంశెట్టి దేవి రమణి, చొప్పకట్ల పల్లవి, ఆ పార్టీ నాయకులు యర్రంశెట్టి వీరాస్వామి, సాయి లిఖిత్ పలువురు పార్టీ నాయకులు నరేష్ ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పామర్రు గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బంది కూడా తాడిశెట్టి నరేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## వృద్ధులు, వితంతువులకు చీరలు పంపిణీ



**పామర్రు మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా పామర్రు శివారు కొరముక్కువానిపురం ఇందిరానగర్ జాలే భగవత్ సింగ్ క్రీస్తు వర్షిప్ టెంపుల్ చర్చిలో పాస్టర్ జె.బి.రాణి, జె.దేవబాలుడు ఆధ్వర్యంలో చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇమ్మానియేల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, ఎన్నారైలు అనూష ప్రదీప్ దంపతులు, గద్దె కోటినాగులుసుభాషిణి దంపతుల చేతుల మీదుగా 30 వేల రూపాయల విలువ గలిగిన చీరలను 25మంది వృద్ధులు, వితంతువులకు పంపిణీ చేశారు. అనంతరం విశ్వాసులకు అన్న సమారాధన నిర్వహించారు. తొలుత చర్చిలో కేక్ కట్ కోసి విశ్వాసులకు పంపిణీ చేశారు. పాస్టర్లు రాణి, దేవబాలుడు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమంలో విశ్వాసులు తోపాటు ఇందిరానగర్ వాసులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## హంసలదీవి బీచ్ లో ఉప్పొంగిన నూతన ఉత్సాహం



**కోడూరు మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర వేళ హంసలదీవి బీచ్ వద్దకు విజయవాడ, విజయనగరం, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి పర్యాటకులు వివిధ వాహనాలతో విచ్చేశారు అధిక సంఖ్యలో పర్యాటకులు బీచ్ వద్దకు విచ్చేయడంతో తీరం వెంబడి సందడి వాతావరణం నెలకొంది పర్యాటకులు తిరుగు ప్రయాణంలో హంసలదీవి శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు సముద్ర తీరం వెంబడి మెరైన్ గస్తీ వహించారు.



## బ్రాహ్మణుల అభివృద్ధి సంక్షేమం కూటమితోనే సాధ్యం..

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా పలువురు జిల్లా నుంచి విచ్చేసిన బ్రాహ్మణ ప్రముఖులు బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ ను గురువారం మచిలీపట్నంలో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పి.వి.ఫణి కుమార్ దృష్టికి తీసుకొచ్చి నూతన సంవత్సరం సందర్భంగా బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా నిరుపేద బ్రాహ్మణులను ఆదుకోవాలని కోరుతూ ఫణి కుమార్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు, పి ఎస్ ఎస్ ఆర్ శర్మ, ఎం.సుబ్రహ్మణ్యం, జమ్మలమడక సేతురామయ్య, వడ్లమన్నాటి మారుతీ దివా కర్, కాళీపట్న పు రఘు, జె ఎస్ ఆర్ మూర్తి తదితరులతోపాటు జిల్లా నుంచి విచ్చేసిన పలువురు బ్రాహ్మణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రతిరోజు నీటి పరీక్షలు నిర్వహిస్తున్నాం

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రతిరోజు నీటి పరీక్షలు నిర్వహించి ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందిస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు నీటి పరీక్షలు నిర్వహిస్తున్నారని, పాత పైప్ లైన్లతో లీకేజీ సమస్యలు వచ్చే ప్రతి పైప్లైన్ లు మార్చి కొత్త పైప్ లైన్లు వేసి ఎక్కడ లీకేజీ లేకుండా నీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ ఉన్నారని, ప్రతి ఒక్కరికి శుద్ధమైన తాగునీరు సరఫరా అవుతుందా లేదా అని ప్రతి రోజు అధికారులు నిరంతర పర్యవేక్షణతో నిర్ధారించుకుంటున్నారని, ప్రత్యేకంగా కొండప్రాంతాలలో తాగునీటి సమస్య లేకుండా ప్రతిరోజు అసిస్టెంట్ ఇంజనీర్లు, ఎమినిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలతో మాట్లాడి వారికున్న సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించుకుంటూ ఎటువంటి తాగునీటి సమస్యలు లేకుండా చూస్తున్నారని కమిషనర్ అన్నారు.

## ఏకలవ్యుని విగ్రహానికి పుష్పాభిషేకం



**నాగాయలంక జనవరి 1 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామంలోని గ్రంథాలయ సమీపంలోని పార్కు వద్ద గల ఏకల వీరుని విగ్రహానికి పలువురు నాయకులు పుష్పమాలవేసి ఆయన ఆశయాలను కొనియాడినారు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా పేరుగాంచిన ఏకల వీరుడి చరిత్రను భవిష్యత్ తరాల వారికి ఎంతో ఆదర్శప్రాయమని భావితరాలలో ఎదుగుదలకు ప్రోత్సాహకరమని ఆయన చేసినటువంటి కార్యక్రమాలను ఈ సందర్భంగా సీనియర్ బిజెపి నాయకులు చన్నగిరి.లతా మోహన్ వివరించినారు. ఈ కార్యక్రమానికి నూతన ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లికార్జున్ రావు (చిన్నబాబు) మెండు. లక్ష్మణరావు మాదివాడ అర్జున్ రావు రేమాల.బాబురావు పుష్ప మాల వేసి శ్రద్ధాంజలి ఘటించినారు. అనంతరం కార్యక్రమం గురించి పేద ప్రజలు గుండెలలో అలారాడుతున్న వ్యక్తి ఏకల వీరుడు అని కొనియాడివారు. ఈ నూతన సంవత్సరం వేల జరిగిన ఏకల వీరుని కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామ ప్రాంతాల నుండి విచ్చేసిన అభిమానులు, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గుడివాక శివాజీ మార్కెటింగ్ యాడ్ డైరెక్టర్ ఉప్పల ప్రసాద్ పేర్ల.భీమేశ్వరరావు ఒక పట్ల వారి పాలెం సర్పంచి అంబటి శ్యాం ప్రసాద్ భావదేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయభాస్కర్ మర్రిపాలెం మాజీ సర్పంచ్ బండ్రెడ్డి బోసు గుడివాక శివరావు తలసిల శివశంకర్ సబ్బినేని.వెంకటేశ్వరరావు చందన సుబ్బారావు మద్ది సుబ్బారావు చౌదరి మాస్టర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసి అనంతరం మిఠాయిలు పంచారు.

# లంకిశెట్టి కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం వేడుకలు గురువారం స్థానిక జగన్నాధపురం లోని లంకిశెట్టి బాలాజీ కార్యాలయంలో వివిధ సంఘాలు పార్టీల కార్యకర్తల ఆధ్వర్యంలో కొత్త సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మచిలీపట్నం కు చెందిన జనసేన తెలుగుదేశం పార్టీ బిజెపి నాయకులు మచిలీపట్నం టు వీలర్స్ మెకానిక్ అసోసియేషన్, పట్టణ వడ్రంగి కార్మిక సంఘం,పట్టణ ఆటో వర్కర్స్ యూనియన్, పట్టణ పెయింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాది లంకి శెట్టి బాలాజీ 15వ వార్డ్ మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ పలు కేకులు కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు ఈశ్వరరావు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు లంకిశెట్టి వనజ చే కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ నూతన సంవత్సరం మచిలీపట్నం అభివృద్ధికి నాంది ప్రస్థానం కావాలని అన్నారు. అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర జనసేన పార్టీ అధ్యక్షులు గడ్డం రాజు జోడిగుడ్ల చైర్మన్ వీరబాబు జనసేన పార్టీ నాయకులు తోట రాజేష్ సువర్ణ కళ్యాణమందిరం అధ్యక్ష కార్యదర్శులు ఆలపాటి రమేష్ పంచపర్వాల సుబ్బారావు మిర్యాల కాపునాడు అధ్యక్షుడు గంట సురేష్ పట్టణ మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాదిరెడ్డి అంజిబాబు తదితరులు పాల్గొని లంకిశెట్టి దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. బాలాజీ ముందస్తుగా ఇచ్చిన పిలుపుమేరకు పలువురు అభిమానులు పెద్ద ఎత్తున నోటు పుస్తకాలు పెన్నులు లంకిశెట్టి దంపతులకు అందజేశారు.త్వరలో పేద పిల్లలకు అవి అందించడం జరుగుతుందని బాలాజీ తెలియజేశారు.. గూడూరు పోసినవారిపాలెం పెడనకు చెందిన పలు నాయకులు నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్నారు.లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఎస్టీ కాలనీలో అన్నదానం.నూతన సంవత్సరంలో పేదవాడు ఆకలితో ఉండకూడదని లంకి శెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు హైదరాబాద్ కు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్లు వర్ధినిడి శ్రీకాంత్ లంకిశెట్టి దీప్తి వారి కుమార్తె వర్ధినిడి ఆశ్రిత ఆధ్వర్యంలో మచిలీపట్నం ముస్తాఖాన్ పేట లో దేవుని తోటలోని ఎస్టీ కాలనీలో గురువారం మధ్యాహ్నం రెండు వందల మంది పేదవారికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ప్రతి ఒక్కరూ పేదవారు ఉండే చోట అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పేదవాడి ఆకలి తీర్చాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంత ఏజీఎం ఎల్ ఎస్ ఎస్ వి డి హనుమంతరావు అన్నారు. ప్రతి ఒక్కరు సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లంకిశెట్టి హరినాథ్ బాబు లంకిశెట్టి పద్మావతి, ఎల్. వనజ, నాగసాయి శ్రావణి, ఎల్. మౌనిక లంకిశెట్టి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సామజికవర్గం అన్ని రంగాలలోనూ ఎదగాలి...



### గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రొండి కృష్ణా యాదవ్

**పెడన, మేజర్ న్యూస్ :** యాదవులు అన్ని రంగాలలోనూ ఎదగాలని ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొండి కృష్ణా యాదవ్ పిలుపునిచ్చారు. పెడన నియోజవర్గం యాదవ సంఘం సమావేశం గురువారం పట్టణంలోని మార్కెట్ యార్డు ప్రాంగణంలో జరిగింది. ఏపిఎంపీఏ కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టి కృష్ణ ప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణా యాదవ్ మాట్లాడుతూ యాదవ సామాజిక వర్గానికి రాజకీయ పార్టీలు పదవుల కేటాయింపుల్లోమరింత ప్రాధాన్యతను పెంచవలసిన అవసరం ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ సామాజిక వర్గం ప్రాతినిధ్యం పార్టీలకతీతంగా గణనీయంగా పెరగాలన్నారు. పిల్లలకు చదువులు చెప్పించే విషయంలో రాజీ లేకుండా వ్యవహరించాలని ఆయన సూచించారు. మచిలీపట్నం దివ్య శంకర్ సూపర్ స్పెషాలిటీ వైద్యులు మరో ముఖ్య అతిథి అయిన జడ్డు శంకర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో వైద్య రంగంలో కూడా యాదవ సామాజిక వర్గం వారి ప్రాధాన్యత పెరిగింది అన్నారు. పెడన నియోజవర్గానికి చెందిన యాదవులు వైద్యం కోసం తన దగ్గరకు వస్తే వారికి రాయితీ తో కూడిన వైద్యం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రముఖ న్యాయవాది మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లపోతు అంకరాజు మాట్లాడుతూ న్యాయ కోసం తన దగ్గరకు వచ్చే వారికి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. భవిష్యత్తులో కృష్ణ యాదవ్ కు రాజకీయంగా ఉన్నతమైన పదవి లభించాలని వక్తలు అందరూ ఆశించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. పెడన గూడూరు బంటుమిల్లి కృత్తివెన్ను మండలాల నుంచి యాదవులు అనుకున్న దానికంటే ఎక్కువ సంఖ్యలోనే హాజరయ్యారు. సంఘ సమావేశం నిర్వహణలో ప్రముఖ పాత్ర పోషించిన బంటుమిల్లి కి చెందిన కొలుసు చందు యాదవ్ తో పాటు నాలుగు మండలాల యువజన సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన యువజన సంఘ నాయకులను కృష్ణ యాదవ్ ఘనంగా సత్కరించారు. అలాగే అతిథులను కూడా నిర్వాహకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు దండుబోయిన గణేష్ బోయిన నాగరాజు నూనె కళ్యాణ్ కుందేటి శివ అరెపు సత్యనారాయణ లంకపల్లి మల్లేష్ బోడావుల గాంధీ మాగంటి గంగరాజు కుందేటి రమేష్ గౌరీ వాసు జాజుల మహేష్ కన్నెపోటి సాయికిరణ్ గంగుమోలు శివన్నారాయణ మెరుగుమాల వెంకటేశ్వరావు ఆరెపు రామరాజు చేవూరి విజయ్ కుమార్ లోయ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# భవిత సెంటర్‌ను పరిశీలించిన డొక్కా సీతమ్మ బృందం



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** మండలంలోని భవిత సెంటర్ను రాష్ట్ర సమగ్ర శిక్ష కార్యాలయం నుండి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథక సంచాలకులు గంగాభవాని, వారి బృందం, ఎన్టీఆర్ జిల్లా సహితి విద్యా సమన్వయకర్త కె నారాయణ సందర్శించడం జరిగింది గంగాభవాని ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల యొక్క విద్య గురించి ఉపాధ్యాయుల గురించి భవిత సెంట్రల్ గురించి అడిగి తెలుసుకున్నారు సమన్వయకర్త అయిన నారాయణ ఎన్టీఆర్ జిల్లాలో 20 భవిత సెంటర్లు ఉన్నాయి 39 మంది ప్రత్యేక ఉపాధ్యాయులు సెంటర్లలో పనిచేస్తున్నారు. 2300 ప్రత్యేక అవసరాలు గలిగా పిల్లలు పాఠశాలలో నమోదయి ఉన్నారని తెలియజేయడం జరిగింది అదేవిధంగా భవిత సెంటర్లలో చదువుకునే విద్యార్థులకు అదే పాఠశాలలో మధ్యాహ్న భోజనం అందించాలని కోఆర్డినేటర్ అడిగినారు దానికి గంగాభవాని సమ్మతి తెలియజేసి రాష్ట్రంలో అన్ని భవిత సెంటర్లలో ఈ అవకాశాన్ని అందించేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ప్రత్యేక ఉపాధ్యాయులు కోఆర్డినేటర్ సంతోషాన్ని వ్యక్తపరిచారు. భవిత సెంటర్లలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషమని గంగాభవాని, బృందం తెలియజేశారు ప్రత్యేక ఉపాధ్యాయులు చంద్రావతి ఉష చాలా చక్కగా విద్యార్థులను చూసుకుంటున్నారని అభినందించారు,విద్యార్థులకు తల్లిదండ్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు చంద్రావతి ఉష కోఆర్డినేటర్ నారాయణ పాల్గొన్నారు.

# గత ఏడాది కంటే మిన్నగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తాం

## తూర్పు నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### కేక్ కట్ చేసి కూరగాయల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్





**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** గత ఏడాది కంటే మిన్నగా ఈ ఏడాది 2026వ సంవత్సరంలో తమ ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పేర్కొన్నారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాయంలో నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఈ వేడుకల్లో పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు, తెలుగుదేశం సీనియర్ నాయకులు దూళిపాళ రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కూరగాయల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీ నాయకులు ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆవిష్కరించారు. గద్దె రామమోహన్ అభిమానులు 2026 బిస్కెట్ లతో దండను తయారుచేసి ఆయనకు వేశారు. అనంతరం కార్యాలయం దగ్గర గంగిరెద్దులు, హరిదాసులతో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. తూర్పు నియోజకవర్గ 20వ డివిజన్ కు చెందిన బండారి కుమారి తన కుటుంబాన్ని ఆర్థిక కష్టాల నుండి ఆదుకోవాల్సిందిగా కోరగా, ఆమెకు ఎమ్మెల్యే రూ.13,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ప్రజలందరికీ నూతన సంవత్సరాల శుభాకాంక్షలు తెలియజేశారు. 2025వ సంవత్సరం కంటే ఎక్కువగా 2026వ సంవత్సరంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. 2025వ సంవత్సరం నిర్వహించిన కార్యక్రమాల కంటే మిన్నగా 2026వ సంవత్సరం ఉంటుందని తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో రాష్ట్రం మరింత ఎక్కువగా అభివృద్ధి పథంలో నడిచేలా చేస్తామన్నారు. గత సంవత్సరం కంటే మూడింతలు ఎక్కువగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు చేసి చూపిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం సాధించాలనుకుంటున్న అన్ని కార్యక్రమాలను సాధించే శక్తిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఆ భగవంతుడు ఇవ్వాలని, ఈ నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. నియోజకవర్గంలోని వివిధ డివిజన్లకు చెందిన నాయకులు, కార్యకర్తలతో పాటుగా కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, కార్పొరేషన్ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సాయి వైష్ణవి ఫెర్టిలైజర్స్ ఆధ్వర్యంలో రైతుల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు





**కనివిని ఎరుగని రీతిలో రైతుల నూతన సంవత్సర వేడుకలు**

**సభ్యత్వం కలిగిన రైతు నష్టం కలిగితే 10,000 ఆర్థిక సాయం**

**అందరి మన్ననలు పొందుతున్న బాలు వీర బ్రహ్మం**

**వత్సవాయి జనవరి 1 మేజర్ న్యూస్ :** కనివిని ఎరుగని రీతిలో మండలం లోని ఇందుగుపల్లి గ్రామంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సాయి వైష్ణవి ఫెర్టిలైజర్స్ ప్రొప్రైటర్ బాలు వీరబ్రహ్మం రైతులందరితో కలిసి రైతుల సమక్షంలో నూతన సంవత్సర సంబరాలు అంబరాన్ని అంటాయి..... సుమారుగా 300 మంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషంగా మారింది.... ప్రతి రైతుకు స్వీట్ బాక్స్, టవల్లు ఆయన అందజేశారు ఈ సందర్భంగా.... బాలు వీరబ్రహ్మం మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని తన దుకాణానికి వచ్చే ప్రతి రైతు కూడా ఆత్మీయంగా స్నేహపూర్వక పలకరింపుతో సహకరించడం వల్లనే ఈ కార్యక్రమానికి అడుగులు వేశానని ఆయన అన్నారు... అదేవిధంగా తన దుకాణంలో రైతు సభ్యత కార్డు అందుబాటులో ఉంటుందని దీని యొక్క పరిమితి కాలం రెండు సంవత్సరాలు ఉంటుందని ఈ కార్డు ఉన్నటువంటి రైతులకు ఏదైనా జరిగి మరణించినట్లయితే మట్టి ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు అందజేస్తారని ఆయన సభాముఖంగా తెలియజేశారు..... రైతుల పట్ల వీరబ్రహ్మం కు ఉన్న ప్రేమను చూసి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి రైతు కూడా ఆయనని అభినందించారు... ఇందుకుపల్లి గ్రామ సర్పంచ్ మొల కృష్ణ రావు ఎంపీటీసీ చావా నాగేశ్వరరావు, పెంటేలవారి గూడెం మాజీ సర్పంచ్ పెంటేల శ్రీనివాసరావు, హరిమళ్ళ రాయల సూరి తెలకుట్ల గురవయ్య...పలువురు ప్రముఖులు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర వేడుకలను మండలంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. కోటగిరిలంకలోని ఆర్సీఎం చర్చిలో బుధవారం రాత్రి 10.30 నుంచి గురువారం తెల్లవారు జామున 2 గంటల వరకూ నూతన సంవత్సర ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. ఫాదర్ సురేష్మార్లో, ఫాదర్ మద్దాల వరప్రసాద్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో మెలగాలన్నారు.

ఏసుక్రీస్తుపై విశ్వాసం ఉంచి ఆయన భోధనలు ఆచరించడం ద్వారా ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సమాధానం దొరుకుతుందన్నారు. ఈ సందర్భంగా ఈ ఇద్దరు ఫాదర్లు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. సీబీసీఎనీ సీ, ఎస్ఈఎఫ్ పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. ఈ సందర్భంగా విశ్వాసులు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు..

## విజయవాడను సూపర్ స్వచ్ లీగ్ సిటీగా నిలబెట్టుకోవటం మనందరి బాధ్యత



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** 2025వ సంవత్సరంలో విజయవాడ, దేశంలోనే ప్రతిష్ఠాత్మక స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డ్స్ సూపర్ స్వచ్ అవార్డును అందుకోవటం ఎంతో గొప్ప విషయమని, ఈ సంవత్సరం కూడా విజయవాడను సూపర్ స్వచ్ లీగ్ సిటీలలో ఒకటిగా నిలబెట్టుకోవటం మనందరి బాధ్యత అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రజలందరూ కాలుష్యాన్ని తగ్గించే దిశగా హరితాంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేయాలని, రెడ్యూస్, రీ-యూస్, రీసైకిల్ పద్ధతులు పాటించాలని, ఇంటి వద్దనే తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని, పర్యావరణహితమైన వస్తువులను వాడి సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నియంత్రించాలని, 2026 లో కూడా విజయవాడను ఉన్నతమైన స్థానంలో నిలబెట్టాలని కమిషనర్ ధ్యానచంద్ర ప్రజలను కోరారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, కూటమి నాయకులు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డలోని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. మండలి బుద్ధప్రసాద్ కు అవనిగడ్డ డీఎస్పీ తాళ్లూరి విద్యశ్రీ, ఆర్.డబ్ల్యూ.ఎస్ అండ్ ఎస్ డీఈఈ బీ.హెచ్.డీ ప్రసన్న, ఏఈఈలు భోగాది జగత్, కిషోర్ బాబు, ఇరిగేషన్ శాఖ డీఈఈ బీబీఎస్ గణపతి, ఏఈఈలు విస్సకోట రామ్ కుమార్, పొన్నూరు రవితేజ, దోవారి విజయ్ కుమార్, తానేటి ప్రసాద్, పంచాయతీ రాజ్ ప్రాజెక్ట్ డీఈఈ మోషేస్, ఏఈఈ భరద్వాజ, ఏపీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ కే.హనుమంతరావు, డిపో అధికారులు, కోడూరు ఎస్ఐ చాణక్య, ఏఓ కే.మురళీకృష్ణ, సిబ్బంది, ఘంటసాల ఎంపీడీఓ డీ.సుబ్బారావు, సిబ్బంది, కోడూరు ఇంచార్జి తహసీల్దార్ జే.సౌజన్య కిరణ్మయి, సిబ్బంది, కోడూరు ఎంఈఓ టీవీఎం రామదాసు, నాగాయలంక ఎంపీడీఓ చంద్రశేఖర్, సిబ్బంది తదితరులు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## డి.జి.పి.ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీపీ





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర డి. జి.పి. కార్యాలయంలో డి.జి.పి. హరీష్ కుమార్ గుప్తాని నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, మర్యాదపూర్వకంగా కలిసి "నూతన సంవత్సరం – 2026" నూతన సం వత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నగర పోలీస్ కమిషన రేతో పాటు డిప్యూటీ పోలీస్ కమిషనర్లు కృష్ణ కాంత్ పటేల్, తిరుమలేశ్వర రెడ్డి, లక్ష్మి నారాయణ, కె.జి.వి.సరిత, కృష్ణ ప్రసన్న, షిరీన్ బేగం, డి.జి.పి. హరీష్ కుమార్ గుప్తాని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.





# టాక్టికల్ అర్బనిజంలో భాగంగా వినూత్న ఆలోచన





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి. షీరిన్ బేగం సూచనల మేరకు వన్ ట్రాఫిక్ ఏ.సి.పి రామచంద్ర రావు ఆధ్వర్యంలో వన్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏ ఉమమహేశ్వర రావు, ఆర్.ఎస్.ఐ.శ్రీధర్ వారి, సిబ్బందితో కలిసి టాక్టికల్ అర్బనైజం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గమ్మ టెంపుల్ దగ్గర శుక్రవారం శనివారం ఆదివారం, ఏదైనా పండగ రోజులలో సాధారణ ట్రాఫిక్, అమ్మవారి గుడికి వచ్చే భక్తుల తాకిడి వల్ల మహా మండపం, పీఎస్ఆర్, కెనాల్ రోడ్డు మొదలైన ప్రాంతాలు ఆటోలు అధికంగా తిరుగుట, అధిక ట్రాఫిక్ రద్దీతో ప్రజల, భక్తులు అవస్థలు పడకుండా, ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధించడా నికి వినూత్న ఆలోచనాలతో మహామండపం నుండి కెనాల్ రోడ్డు వైపు ట్రాఫిక్ కోన్స్, స్టేపర్ సహాయంతో కేవలం ఆటోలు వెళ్ళు టకు, అదేవిధంగా, ఆటోలు తాత్కాలికంగా నిలుపటకు వినూత్న ఆలోచన చేసినారు. బ్యారేజ్ వైపు నుండి, ఘాట్ రోడ్డు వైపు నుండి పీఎస్ఆర్ మీదగా కెనాల్ రోడ్డు వైపు వెళ్ళు సాధారణ ట్రాఫిక్, శుక్ర,శని, ఆదివారాలలో దర్శనం నిమిత్తం వచ్చే అధిక ట్రాఫిక్ ను సులభంగా వెళ్ళటకు గాను చేసిన ఏర్పాటులను భక్తులు,వాహనదారులు, సాధారణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డిసిపి చేసిన సదరు ప్రయోగాత్మకమైన ఆలోచనలను వన్ ట్రాఫిక్ పిఎస్ ఎసిపి రామచంద్ర సూచనతో సెక్టార్ 1 సిఐ ఉమామహేశ్వర రావు, ట్రాఫిక్ ఎస్ఐలు శ్రీధర్, ఓంకార్ కార్యరూపంలోకి తీసుకొచ్చి సాధారణ ప్రజలకు, గుడికి వచ్చే భక్తుల యొక్క మన్ననలు పొందారు.

# కూటమి ప్రభుత్వంలో నాటక రంగానికి ప్రాధాన్యత

## రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాటక రంగానికి విశేషమైన మద్దతు లభిస్తోందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ పేర్కొన్నారు. మండల పరిధిలోని మేడూరు గ్రామంలో తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాటక రంగానికి ప్రాధాన్యత నిస్తూ దాని అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేశారని తెలిపారు. అన్ని విధాలైన నాటకాలకు తమ నాటక అకాడమీ ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. రాష్ట్రంలో నాటకాల ప్రదర్శన కొరకు 50 పర్యాటక ప్రాంతాలను ప్రత్యేకంగా గుర్తించామని తెలిపారు. తాము గుర్తించిన ప్రాంతాలలో ప్రత్యేకంగా నాటక ప్రదర్శనలను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. నాటక సంఘాలను రిజిస్టర్ చేసుకున్న వారికి తగిన గుర్తింపును అందిస్తామన్నారు. అంతేకాక రిజిస్టర్ చేసుకున్న అనంతరం వివరాలను తమ అకాడమీకి అందించి నాట్య ప్రదర్శన చేసిన కళాకారులకు ఆర్థిక సహకారాన్ని కూడా అందిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమం రాష్ట్రంలో పరుగులు పెడుతున్నాయన్నారు. కృష్ణాజిల్లాలో మచిలీపట్నం పోర్టు నిర్మాణంతో ఎంతోమందికి ఉపాధి లభిస్తోందన్నారు. స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సహకారంతో తమ గ్రామంలో రహదారులు, ఉన్నత పాఠశాల, ఇతర అభివృద్ధి పనులu చేపట్టేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. రాజధాని అమరావతి నిర్మాణం పనులు చురుగ్గా సాగుతున్నాయని, కొన్ని వేల మందికి ఈ నిర్మాణ పనుల ద్వారా ఉపాధి లభిస్తోందని తెలిపారు. అర్హులైన కళాకారులకు పింఛను సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామస్తులు గొల్లపల్లి సురేష్ బాబు, సుంకర వెంకటేశ్వర స్వామి కూడా పాల్గొన్నారు.



## ఉత్తమ కార్యకర్తలను అభినందించిన ఎమ్మెల్యే వసంత

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వెల్లటూరు శివారు భీమవరప్పాడు, గంగినేనిపాలెం, అత్కూరు, కవులూరు గ్రామాలకు చెందిన 110, 117, 145, 156 బూత్ కన్వీనర్లు రేణుమనుగుళ్ళ శివయ్య, ఆళ్ళ గోపాలకృష్ణ, మందా ఇజ్రాయెల్, మహ్మద్ అజాన్ లు జి.కొండూరు మండలంలో పార్టీ కార్యక్రమాలను, 18 నెలలుగా నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్తూ ముందంజలో నిలిచిన సందర్భంగా వారికి తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నుంచి ప్రశంస ప్రతం రాగా వాటిని నేడు మైలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ వారిని శాలువాతో సత్కరించి అభినందించి ప్రశంస పత్రం అందజేశారు, అనంతరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు, లంక నాగేశ్వరరావు ( నాని), మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు, చెవుటూరు పిఏసిఎస్ అధ్యక్షులు ఈమని మురళి కృష్ణ, వెల్లటూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పచ్చిగోళ్ళ బాల కృష్ణ, వెల్లటూరు గ్రామ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఆకుల రామారావు వారికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## శాంతి భద్రతల పర్యవేక్షణలో సేవా సంస్థలు భాగస్వామ్యం వహించాలి



**పామర్రు మేజర్ న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణలో సేవాసంస్థ లు భాగస్వామ్యం కావాలని పామర్రు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వి. రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. పామర్రు మానవత సేవాసంస్థ ఆధ్వర్యంలో శివరామ థియేటర్ ప్రాంగణంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో ఆయన కేక్ కట్ చేసి ప్రసంగించారు. మానవత విలువలను కాపాడుతున్న సంస్థ అని ఆయన కొనియాడుతూ మాదక ద్రవ్యాలు అరికట్టడంలో సేవా సంస్థ ప్రతినిధులు సాంఘికబాధ్యతగా సహకరించాలని కోరారు. సంస్థ అధ్యక్షులు ఎన్. త్రివిక్రమరావు అధ్యక్షతన జరిగిన ఈసభలో పామర్రులో విశిష్ట సేవలు అందించి అంకితభావంతో విధి నిర్వహణ చేస్తున్న అగ్నిమాపక కేంద్రం అధికారి నాగిరెడ్డి రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ కె. సుధాకరరావు, పోస్టల్ ఉద్యోగి జాస్తి అలేఖ్య సాయి, స్వచ్ఛ సూపర్ వైజర్ మాదుగుల శివనాగు, ఆరోగ్య మిత్ర వీరంకి పోతురాజు, నేపాల్ గుర్కా మహేష్ లను మానవత ప్రతిభ పురస్కారంతో సన్మానించారు. మానవత సేవా సంస్థ రీజియన్ చైర్మన్ పి.ఎం.ఎస్. ప్రసాద్, జిల్లా కన్వీనర్ లు సీతాల ప్రసాద్, పామర్తి వెంకట నారాయణ, కార్యదర్శి అరిగిల బాలుడు, ఆత్మీయ కమిటీ చైర్మన్ మంతెన రామాంజనేయులు, డైరెక్టర్ లు వై.ఎస్.ఎన్. ప్రసాద్, సోమవరపు రామారావు, ప్రభాకరరావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కి శుభాకాంక్షలు తెలిపిన సమాచార, పౌర సంబంధాల అధికారులు



**విజయవాడ, మేజర్ న్యూస్:** గౌరవ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కు గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారులు కేవీ రమణ, కె.రవి, వీవీ ప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## 37వ రహదారి భద్రతా మాసోత్సవాల ప్రారంభం

### ఈ నెల 1 నుంచి 31వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు




**విజయవాడ, జనవరి 1, మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ జిల్లాను రహదారి ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టి భాగస్వామ్యం అవసర మని.. ఈ నెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 37వ రహదారి భద్రతా మాసోత్సవాలు జరగనున్నాయని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. 37వ రహదారి భద్రతా మాసోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం కలెక్టరేట్‌లో రవాణా శాఖ అధికారులతో కలిసి ఆవిష్క రించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ శిక్షణతో భద్రత, సాంకేతికత ద్వారా పరివర్తన ఇతివృత్తంతో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ మాసోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సమన్వయ శాఖల అధి కారుల భాగస్వామ్యంతో ఈ మాసోత్సవాల సందర్భంగా వివిధ ప్రత్యేక అవ గాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వివిధ రకాల పోటీలు, ర్యాలీలు, సమావేశాలు వంటివి నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికుల పట్ల ప్రేమను చాటుకున్న సర్పంచ్ సీతయ్య..



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామ పంచాయతీలో అరుదైన ఘటన చోటుచేసుకుంది. సాధారణంగా పంచాయతీ పారిశుధ్య కార్మికులకు జీతాలు ఐదు లేదా పదో తారీకు లోపు చెల్లిస్తారు, కానీ అంబాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గండికోట సీతయ్య పారిశుద్ధ కార్మికులకు 31 వ తారీకు రోజునే వారికి జీతాలను చెల్లించి వారి పట్ల ప్రేమను మరోసారి నిరూపించుకున్నారు.సర్పంచ్ సీతయ్య పారిశుద్ధ్య కార్మికుల పట్ల చూపిన ప్రేమను గ్రామస్తులు పలువురు ప్రశంసల జల్లు కురిపించారు. పారిశుద్ధ్య కార్మికులు మాట్లాడుతూ మా పట్ల సర్పంచి సీతయ్య తీసుకున్న నిర్ణయానికి ఎప్పుడు రుణపడి ఉంటామని ఒకటో తారీకు అవసరం ఉంటుందని గ్రహించి మాకు జీతాలు చెల్లించినందుకు పారిశుద్ధ్య కార్మికులు కృతజ్ఞతలు తెలియజేశారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999